|| ధర్మో రక్షతి రక్షితః ||

# లహరి

( ఆధ్యాత్మిక - సామాజిక దినపత్రిక )

ధర్మం | సమాజం | నిజాయితీ వార్తలు

టీ మీడియా (తెలుగు డిజిటల్) అనుబంధం

www.tmedia.net.in

Spot Speed NEWS

సంపుటి: 01 | సంచిక: 169 | గురువారం | 18-06-2026 | శ్రీ పరాభవ నామ సంవత్సరం

## సాయిబాబా కథ



మహారాష్ట్రలోని షిరిడీ అనే చిన్న గ్రామంలో సాయిబాబా నివసించారు. ఆయన జన్మస్థలం, తల్లిదండ్రుల గురించి స్పష్టమైన సమాచారం లేకపోయినా, చిన్న వయసులోనే షిరిడీకి వచ్చి ప్రజలకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించారు.

సాయిబాబా ఎల్లప్పుడూ "సబకా మాలిక్ ఏక్" (అందరికి దేవుడు ఒక్కడే) అని బోధించేవారు. హిందువులు, ముస్లింలు అనే తేడా లేకుండా అందరిని సమానంగా చూసేవారు. ప్రేమ, దయ, సేవ, విశ్వాసం మరియు సహనమే ఆయన ప్రధాన బోధనలు.

ఒకసారి గ్రామంలో నీటి కొరత ఏర్పడింది. అప్పుడు సాయిబాబా తన ఆశీర్వాదంతో ఒక బావలో నీరు వచ్చేలా చేశారని భక్తులు చెబుతారు. మరోసారి నూనె లేకపోయినా నీటితోనే దీపాలు వెలిగించి ప్రజలను ఆశ్చర్యపరిచారు.

సాయిబాబా వద్దకు వచ్చిన పేదలకు ఆహారం పెట్టడం, రోగులను ఆదుకోవడం, కష్టాల్లో ఉన్నవారికి ధైర్యం చెప్పడం ఆయన నిత్యకృత్యం. ఆయన ఇచ్చిన "ఉది" (పవిత్ర బూడిద) అనేక మందికి ఆరోగ్యం, మనశ్శాంతి కలిగించిందని భక్తులు నమ్ముతారు.

1918 అక్టోబర్ 15న సాయిబాబా మహాసమాధి పొందారు.

ప్రస్తుతం షిరిడీలోని సాయి బాబా సమాధి మందిరం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులకు ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఉంది.

## ఈరోజు తెలుగు పంచాంగం

- సంవత్సరం: శ్రీ పదాభవ నామ సంవత్సరం
- మాసం: జ్యేష్ఠ మాసం
- పక్షం: శుక్ల పక్షం
- వారం: గురువారం

### సూర్యోదయం – సూర్యాస్తమయం

సూర్యోదయం: 5:35 గంటలకు

సూర్యాస్తమయం: 6:42 గంటలకు

### తిథి

శుక్ల చవితి సాయంత్రం 6:58 వరకు

అనంతరం పంచమి ప్రారంభం

### నక్షత్రం

పుష్యమి ఉదయం 11:32 వరకు

తరువాత ఆశ్లేష నక్షత్రం

### శుభ సమయాలు

- అభిజిత్ ముహూర్తం: 11:42 AM – 12:35 PM
- అమృత ఘడియలు: 5:41 AM – 7:09 AM

### అశుభ సమయాలు

- రాహుకాలం: 1:47 PM – 3:25 PM
- యమగండం: 5:35 AM – 7:14 AM
- గులిక కాలం: 8:52 AM – 10:30 AM
- దుర్ముహూర్తం: 9:57 AM – 10:50 AM, 3:12 PM – 4:05 PM
- వర్జ్యం: 11:34 PM – 01:05 AM (జూన్ 19 తెల్లవారుజామున వరకు)

## తెలివైన కుందేలు – పిల్లల కథ



- ఒక అడవిలో ఒక పెద్ద సింహం ఉండేది. అది ప్రతిరోజూ జంతువులను వేటాడి తినేది. దీంతో అడవిలోని జంతువులన్నీ భయపడిపోయాయి.
- ఒక రోజు జంతువులన్నీ కలిసి సింహం దగ్గరకు వెళ్లి, "రాజా! మీరు వేటాడకుండా ఉంటే ప్రతిరోజూ మాలో ఒక జంతువును మీ వద్దకు పంపిస్తాము" అని చెప్పాయి. సింహం అంగీకరించింది.
- ఒక రోజు కుందేలుకు వంతు వచ్చింది. కుందేలు చాలా తెలివైనది. అది ఉద్దేశపూర్వకంగా ఆలస్యంగా సింహం వద్దకు వెళ్లింది.
- సింహం కోపంగా, "ఎందుకు ఆలస్యం చేశావు?" అని అడిగింది.
- కుందేలు, "మహారాజా! మరో సింహం నన్ను అడ్డుకుంది. అది ఈ అడవికి తానే రాజునని చెప్పింది" అంది.
- సింహం కోపంతో, "అది ఎక్కడ ఉంది?" అని అడిగింది.
- కుందేలు సింహాన్ని ఒక బావి దగ్గరకు తీసుకెళ్లింది. బావిలోకి చూడమంది. సింహం నీటిలో తన ప్రతిబింబాన్ని చూసి మరో సింహమని భావించింది. కోపంతో బావిలోకి దూకింది.
- అలా సింహం బావిలో పడిపోయి చనిపోయింది. అడవిలోని జంతువులన్నీ సంతోషంగా జీవించసాగాయి.

## అమ్మవారి ఆలయంలో వైభవంగా ఆర్జిత సేవలు



**తిరుపతి: 18:** కలియుగంలో భక్తుల కోరికలను కరుణతో తీర్చే సిరుల తల్లి శ్రీ పద్మావతి అమ్మవారి అనుగ్రహంతో భక్తులకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఆధ్యాత్మిక ప్రశాంతత సంకల్పిస్తూ తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నిత్యం ఆర్జిత సేవలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. పాంచరాత్ర ఆగమ శాస్త్ర విధానాల ప్రకారం జరుగుతున్న ఈ సేవల్లో దేశ విదేశాల నుండి వేలాదిమంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులవుతు న్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో నిత్య, వారాంత, నెలవారీ, వార్షిక, శాశ్వత ఆర్జిత సేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అమ్మవారికి సమర్పించే ప్రతి సేవ భక్తులలో భక్తి భావనను పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగిస్తోంది.

### నిత్య సేవలు

- సుప్రభాత సేవ: ఉదయం 4.30 (శుక్రవారం 3.30)
- సహస్రనామార్చన: ఉదయం 5.00 (శుక్రవారం 4.00)
- కల్యాణోత్సవం: ఉదయం 10.00
- కుంకుమార్చన: మధ్యాహ్నం 3.00 – 4.00
- సహస్ర దీపాలంకార సేవ: సాయంత్రం 5.00 – 6.00
- ఏకాంత సేవ: రాత్రి 9.30 (శుక్రవారం 9.45)
- వేదాశీర్వచనం: ఉదయం 9.00 – సాయంత్రం 5.00
- వి.ఐ.పి. బ్రేక్ దర్శనం: 11.30 AM – 12.00 PM

### వారాంతపు సేవలు

- సోమవారం: అష్టదళ పాదపద్మారాధన (7.00 AM)
- గురువారం: తిరుప్పావడ సేవ (7.00 AM)
- శుక్రవారం: వస్త్రాలంకరణ (5.30 AM), అభిషేకం, అనంతరం దర్శనం (7.00 AM)
- లక్ష్మీపూజ: శుక్రవారం (9.30 AM)
- శనివారం: పుష్పాంజలి (7.30 AM)

### నెలవారీ సేవలు

- ప్రతి నెల మొదటి బుధవారం: అష్టోత్తర శతకలశాభిషేకం (7.00 AM)



### వార్షిక సేవలు

- మే: వార్షిక వసంతోత్సవాలు
- సెప్టెంబర్: పవిత్రోత్సవాలు
- నవంబర్: వార్షిక బ్రహ్మోత్సవాలు (అంకురార్పణ – లక్ష కుంకుమార్చన, పుష్పయాగం)
- ఆగష్టు/సెప్టెంబర్: వరలక్ష్మీ వ్రతం



### శాశ్వత సేవలు

- నిత్య అర్చన, ఊంజల్ సేవ – భక్తులు కోరిన రోజున
- శ్రీ శ్రీనివాస స్వామివారి ఆలయంలో ప్రతి శనివారం ఉదయం అభిషేక సేవ
- శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రతి ఆదివారం ఉదయం అభిషేక సేవ



**ఆర్జిత సేవల టికెట్ బుకింగ్**

ఆర్జిత సేవల టికెట్లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ **https://ttdevesthanams.ap.gov.in** లో ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా పొందవచ్చు.

ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో, సేవ సమయానికి ముందుగానే ఆలయానికి చేరుకోని టీటీడీ నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు.

భక్తులు అమ్మవారి సేవల్లో పాల్గొని దైవానుగ్రహాన్ని పొందాలని కోరడమైంది.